# తులారాశి

**చిత్త 3, 4 పాదములు, స్వాతి 1, 2, 3, 4 పాదములు, విశాఖ 1, 2, 3 పాదములు**

ఈ రాశివారికి గురుడు జులై 13 వరకు 10 వ ఇంట రజితమూర్తి తదాది 11 వ స్థానములో రజితమూర్తి, శని సంవత్సరము అంతయు 2 వ స్థానములో రజితమూర్తి, రాహువు జనవరి 29 వరకు 12 న లోహమూర్తి, తదుపరి 11 వ ఇంట లోహమూర్తి. కేతువు జనవరి 29 వరకు 6 వ ఇంట లోహమూర్తి, తదాది 5 వ స్థానములో లోహమూర్తి.

ఈ రాశివారికి ఈ సంవత్సరము మిశ్రమముగా వుంటుంది. గురుబలము సంవత్సర ప్రారంభములో అంతంత మాత్రముగా ఉన్నను తదుపరి స్థాన చలనము వలన యోగదాయకముగా వుంటుంది. చేపట్టే శుభ కార్యములలో తరచూ విఘ్నములు కలుగుతాయి. ఆర్థిక వ్యవహారాలలో పురోగతి ఆశించిన స్థాయి కన్నా కొంత ఇబ్బందికరముగానే వుంటుంది. శని, రాహు, కేతు ల సంచారము మిశ్రమముగా వుంటుంది. విద్యా, వైజ్ఞానిక రంగములవారికి కొంత యోగదాయకము, విద్యార్థులకు మంచి సమయము, శ్రమ పట్టుదల వలన మంచి ఫలితాలను పొందుతారు. వృత్తి, వ్యాపార, వ్యవహారముల వారికి గతము కంటే కొంత మేలు, ఉద్యోగస్తులకు ఆశించిన స్థాయిలో ఫలితములు వుంటాయి, ఆరోగ్య విషయము కొద్దిగా శ్రద్ధ చూపినట్లయితే సంతృప్తిగా వుంటుంది.

శని సంచార ప్రభావముచే అధిక ప్రయాణములు, వృధా ఖర్చులు, అకారణ విరోధాలు, చేయవలసిన పనులలో ఆటంకములు కలుగుతుంటాయి, స్థిరాస్తి, క్రయ విక్రయములు, నూతన నిర్మాణములు కొంత వాయుదా వేయుట మంచిది. శత్రువులు మారినట్లుగా కనిపించిన మీరు పూర్తి స్థాయిలో వారిని నమ్మకూడదు. వారిని నమ్మినట్లయితే అధిక ధన వ్యయము, ధన నష్టము కలుగుతుంది. విద్యార్థులు విదేశీ ఆలోచనల కంటే, స్వదేశములోనే వుండి మీ పనులు చేసుకోనడము మంచిది. ఉద్యోగ ప్రయత్నమూ చేసే వారికి భగవంతుని నమ్మినట్లయితే కష్ట సాధ్యమైన పనులు కూడా మీకు అనుకూలముగా మారుతాయి. ఉద్యోగులు స్థాన చలనముకై చేసే ప్రయత్నములు ఫలించవు. రాజకీయ నాయకుల వలన చికాకులు ఎదుర్కొంటారు. రాజకీయ నాయకులకు తమ వారే ఇబ్బందిగా మారుతారు. న్యాయకోవిదులకు మంచి కాలము, అన్ని రకాల వ్యాపారములు మెలకువతో చేసిన మంచి లాభములు పొందుతారు, కోళ్ళ, మత్స్య, సుగంధ పరిశ్రమల వారికి మంచి కాలము, ఇతరులతో మాట్లాడేటప్పుడు ఆచితూచి మాట్లాడుట మంచిది.

ఈ రాశివారు శని, రాహు, కేతు జపములు, దుర్గ, చండి పారాయనములు, హోమములు చేయుట, స్త్రీలు విష్ణు సహస్రనామ పారాయనములు, శివాలయ దర్శనములు, రామనామ స్మరణము చేయుట మంచిది.

www.sakalapoojalu.com